# వడియారం గ్రామంలో మేడే సంబరాలు

### జెండా ఎగరవేసిన గీతా కార్మికుడు వెంకటగౌడ్

**చేగుంట, మే 1,మెదక్ టుడేన్యూస్:** చేగుంట మండలం వడియారం గ్రామంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి స్థానిక వడియారం నివాసి అయినా గీత కార్మికుడు వెంకట్ గౌడ్ జెండా ఎగరవేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటీష్ వారు 200 సంవత్సరాలు పరిపాలన చేసి మన భారతదేశంలో ఉన్న కార్మికులను నానా విధాలుగా హింసిస్తూ, వారితోనే ఎట్టి చాకిరి చేయించుకొని 24 గంటలు పని చేయించుకుని డబ్బులు ఇవ్వని రోజులు చాలా ఉన్నాయి. అటువంటి వారిని మొట్టమొదటిసారిగా మన భారత దేశంలో ఈ మేడే 1990 లో విటల్ లో స్టార్ట్ అయింది 1920 సంవత్సరంలో



అల్లూరి సీతారామరాజు కార్మికుల తరఫున ఉండి బ్రిటిష్ వారిని గడగడ లాడించి ఎనిమిది గంటలు పని మాత్రమే చెయ్యాలి అని మొట్ట మొదటిసారిగా పోరాడీనాడు .కార్మిక నాయకుడు మా ఏరియాలో ఉన్న కేవల్ కిషన్ కూడ పోరాడినాడు. శ్రీకాకుళంలో కూడా మొట్టమొదటిసారిగా అల్లూరి సీతారామరాజు అతని వర్గీయులు ఎన్ని గంటలు మాత్రమే పని చేయాలి అని పోరాడినారు.చేగుంట మండలంలోఉన్న కంపెనీ యజమానుల కు తెలియపరచున్నది లేబర్ లకు ఎనిమిది గంటలు పని కల్పించి కంపెనీ రూల్స్ ప్రకారం 16 వేల జీతం తప్పనిసరి చెల్లించాలన్నారు.అదే విధంగా సఫై కార్మికుల జీతాలు ప్రభుత్వం సకాలంలో చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ తో పాటు సిఐటియు ఇండస్ట్రియల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతర్ల వెంకటేష్,మాజీ ఉపసర్పంచ్ పుర్ర పాపయ్య, పెద్ద సిద్దరాములు, వెల్దుర్తి రవి, గుని స్వామి, వెల్దుర్తి ఎల్లం, దాసరి చంద్రం, కృష్ణ,సంపత్, నవీన్, దాసు,పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి.

### ఎంఈఓ ప్రతాప్ రెడ్డి..



**పాపన్నపేట,మే,1, మెదక్ టుడే న్యూస్:** ఈనెల 2వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే బాల బాలికలలు ఈ క్యాంపుకు అర్హులన్నారు. ఈ క్యాంపులో డ్రాయింగ్, క్రాఫ్ట్, కరాటే, కుట్లు, అల్లకం, డ్యాన్స్, వివిధ రకాల ఆట పాటలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనునట్లు ఆయన వెల్లడించారు. 15 రోజులపాటు కొనసాగే ఈ క్యాంప్ పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ తో పాటు మంచినీటి సౌకర్యం కల్పించనునట్లు ఆయన వివరించారు. మిగతా వివరాలకు 8500200859 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. వీటిని నేర్పడానికి అర్హత గల ఇన్స్పెక్టర్లు తమను సంప్రదించాలని వీరికి ఒకరికి రూపాయలు 3000 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు.

# చేగుంటలో ఘనంగా కార్మిక దినోత్సవ సంబరాలు

### జెండా ఎగరవేసిన అధ్యక్షుడు తలారి లింగం

**చేగుంట, మే 1,మెదక్ టుడే న్యూస్:** చేగుంట పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ దగ్గర పారిశుధ్య కార్మికుల అధ్యక్షులు తలారి లింగం చేతిలో మీదుగా మేడే జెండా ఆవిష్కరణ జరిగినది. తను మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి ఈ ప్రభుత్వం వేతనాలు ఇవ్వడం లేదు వేతనాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము మరియు ఏ సఫాయి కార్మికుడైన పారిశుద్ధ్య పనిచేస్తు చనిపోతే గెటర్ హైదరాబాద్ లో 25 లక్షలు ఎలాగైతే చేసినారో గ్రామపంచాయతీ లో కూడా 25 లక్షల బీమా ఇవ్వాలని కోరుతున్నాము. మరియు ఈఎస్ఐ పిఎఫ్ కొన్ని గ్రామపంచాయతీలో చెల్లించడం లేదు . ఆ ఈఎస్ఐ పీఎఫ్



కూడా చెల్లించాలని కోరుతున్నాము. మా గ్రామపంచాయతీ వేతనాల గురించి అధికారులు ఇన్చార్జి మంత్రి గానీ మన ముఖ్యమంత్రి గానీ పట్టించుకోని గ్రామపంచాయతీ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. కొన్ని కంపెనీల్లో 12 గంటల డ్యూటీ చేయిస్తున్నారు.కార్మికులకు మాత్రం ఎన్ని గంటలు డ్యూటీ మాత్రమే ఉంటుంది గనక కలెక్టర్ గారు స్పందించి కంపెనీలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు, చిట్టపోయిన శ్రీనివాస్ గడ్డమీది సత్యనారాయణ దాలే రాములు కన్నె లలిత ఎర్ర సాయమ్మ పొట్టి వెంకటి అంతు నవీన్ జ్యోతి సిరిగోజి సువర్ణ సింధు కృష్ణ వెంకటి నవీన్ నందు లక్ష్మి పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో నర్సాపూర్ జడ్జ్



**పాపన్నపేట,మే,1, మెదక్ టుడే న్యూస్:** ఏడుపాయల వన దుర్గ భవానీ మాతను నర్సాపూర్ ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ హేమలత గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈమెకు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి వారి పేర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట వేద పండితులకు శంకర శర్మ, పార్థివ శర్మతోపాటు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, బత్తిని రాజు, వరుణాచారి, నర్సింలు తదితరులున్నారు..

# రుక్మాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ

**చేగుంట,మే1,మెదక్ టుడే న్యూస్ :** చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి.ఎమ్మార్పీఎస్ చేగుంట మండలం అధ్యక్షుడు కొప్పుల రామస్వామి వారికి అభినందనలు తెలిపినారు. కొలుపుల రామస్వామి మాదిగ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు బాగుండాలి, దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకువచ్చేది కార్మికుల శ్రమ ఎంతగానోఉంటుంది.కాబట్టి దేశాని అభివృద్ధి పథంలో కార్మికుల శక్తిముడిపడి ఉంటుంది. కాబట్టి కార్మికుల శ్రేయస్సు దేశానికి మంచి శక్తి కాబట్టి కార్మికులను ప్రతి ఒక్కరూ మంచి గౌరవంతో చూడాలి, వారికి





సముచిత స్థానం ఇవ్వాలి. ఏ ప్రభుత్వాలైనా కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి కార్మిక శాఖ మంత్రి ఇల్లు మరి ఎన్నో పథకాలు తీసుకురావాలి.వాళ్ళ యోగక్షేమాలు చుసుకుంటూ కార్మికులకు అండగా ఉంటూ కార్మికుల శక్తిని దోపిడీ చేయకుండా వాళ్ళ శక్తికి తగ్గట్టు వేతనాలు ఇవ్వాలి. వాళ్ల శక్తికి తగ్గట్టుగా వేతనాలు ఇవ్వాలి.వాళ్ల కుటుంబాలు బాగుపడాలి అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కొప్పుల రామస్వామి తో పాటు కార్మిక సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్మిక సంఘసభ్యులు పాల్గొనడం జరిగినది

# నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది



**మెదక్ మే 1 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** భారతీయజనతా పార్టీ ఓ బి సి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం నాడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల గణన మరియు జన గణన కోసం భారత దేశ చరిత్రలో నిర్ణయాత్మకమైన నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం గా భావిస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం మెదక్ జిల్లా కేంద్రంలో చేయడం జరిగింది ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ బీసీలకు బహుజనులకు విద్యా ఉద్యోగంతో పాటు రాజకీయ చైతన్యం కోసం భారతీయ జనతా పార్టీ తీసుకొచ్చిన విధానం భవిష్యత్తులో యువతకు రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబించే విధంగా ఉంటుందని మహాత్మా జ్యోతిబాపూలే కన్న కలలు సాకారం అయ్యే దిశగా బిజెపి అడుగులు వేస్తుందని భారతీయ జనతా పార్టీ అగ్రవర్ణాల పార్టీ కాదు అన్నగారిన కులాల కోసం అహర్నిశలు పనిచేస్తుందని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే రెడ్డి కల్కి నాగరాజ్ లోకేష్ బక్క వారి శివ భాను మధు సాయికిరణ్ రాహుల్ సన్నీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పరిగి లో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**- కార్మికులతో కలిసి జెండాలు ఆవిష్కరించిన - సిపిఎం నాయకులు**
**- ఐక్యతకు నిదర్శనం మే డే - సిపిఎం - సీఐటీయూ**

**వికారాబాద్ జిల్లా మే 2 పరిగి :** మే డే పోరాట స్ఫూర్తితో మతోన్మాద రాజకీయాలను అడ్డు కుందామని సిపిఎం పరిగి ఏరియా కమిటీ సిఐటియు నాయకులు అన్నారు. మేడే సందర్భంగా సిపిఎం,సిఐటియు ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని లేబర్ అడ్డా,తుంకుల గడ్డ,డా బి ఆర్. అంబేద్కర్ చౌరస్తా,మున్సిపల్ కార్యాలయం,ఎలక్ట్రిసిటీ కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య,సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ..మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనుషలమే...మా శక్తికి కూడా పరిమితు లుంటాయి....ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పో రాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు.47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్రం 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ వారు అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేసి మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్



కోడ్స్ కుదించి ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసా?ధారణం. కార్మిక చట్టాలను పారిశ్రామిక రంగం లో అమలు కోసం పోరాటం అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలక వర్గాలు బహుళజాతి కం పెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అ సంఘటిత రంగంలో అయితే ఇది మరింతగా విస్తరిం చింది. ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగాల పే రుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కా ర్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. పైగా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యను తగ్గి స్తూ కాంట్రాక్టీరణ చేపడుతున్నారు. ప్రైవేటీకరణ పెరిగి న కొద్దీ సర్వీసు భద్రత తగ్గుముఖం పడుతోంది. ఫలి తంగా శ్రమదోపిడీ పెరుగుతోంది. ప్రపంచీకరణ వల్ల వందల సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా నేడు అమలుకు నోచుకోవడం లేదన్నారు.ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు.కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్ చేసి సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడం లేదన్నారు. నిత్యవసర ధరలు ప్రజలపై మోపి కార్పొరేట్లకు రైతులు ఇస్తుందని ఏద్దేవా చేశారు.వ్యవసాయ కార్మికులు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మె బంద్ ను నిర్వహించబోతున్నామని అన్నారు.ఇప్పటికైనా మోడీ తన విధానాలను మార్చుకొని కార్మిక రైతాంగ ప్రజల సంక్షేమ కొరకు పాటుపడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు మంగమ్మ,ఎండి.హబీబ్, సత్యయ్య, రఘురాం ,సీఐటీయూ నాయకులు,ఆశ యూనియన్ నాయకులు పద్మమ్మ స్వరూప,సుజాత అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సరూప మణిమాల ప్రమీల,మున్సిపల్, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజనం,ఎస్ పి ఎం కిష్టయ్య నర్సింలు ప్రశాంత్ రఘు పద్మమ్మ యాదయ్య,నర్సింలు,బాలయ్య,పాండు యాదయ్య హనుమంతు వెంకట్ రాములు మల్లేశం రవి తిరుమలమ్మ,ఎస్ పి ఎం. ఆనందు, జంగయ్య రవికుమార్, చెన్నారెడ్డి,మొగులయ్య రాంచేంద్రీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ప్రతినిధి మే 2**

వికారాబాద్ జిల్లా, పూడూర్, మండల పరిధిలోని కంకల్ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో 2007-08 వ 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం తేది 1.1.2025 గురువారం రోజున నిర్వహి ంచారు. ఉపాధ్యా యులు విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు కు తెచ్చుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యా యులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వచ్చిన ఉపాధ్యాయుల పేర్లు వీరన్న నిరంజన్ మైపాల్ లక్ష్మణ్మధుసూదన్బుచ్చిబాబు ఉపాధ్యా యురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# పిట్టలగూడెంలో తాగునీటికి తండ్లాట

### రెండు నెలలుగా మిషన్ భగీరథ నీళ్లు బంద్ పైపులైన్ మరమ్మతులు చేపట్టడంలో అధికారుల విఫలం

**మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 30:** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామ శివారుపల్లె పిట్టలగూడెంలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య నెలకొంది. తాగునీరు లేక గూడెం వాసులు అల్లాడిపోతున్నారు. పిట్టలగూడెంలో సుమారు 60 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇందులో 250 నుంచి 300 జానాభా ఉంది. పిట్టలగూడెంకు తాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రెండు బోరుబావులు ఉన్నాయి. రెండు నెలల క్రితమే రెండు బోరుబావులు ఎండిపోయాయి.మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గుక్కెడు నీళ్లు దొరక్క ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయి రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గూడెం ప్రజలు తాగునీటికి పడుతున్న ఇబ్బందులను చూసి తండాకు చెందిన తుమ్మల



అశోక్ తన బోరుబావి నుంచి గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటిని ఎక్కిస్తే పైపులైన్ దెబ్బతినడంతో ఇండ్లలోకి నీటి సరఫరా కావడం లేదు. మంచి నీళ్లు అందించాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించు కోవడం లేదనిగూడెం వాసులు మండిప డుతున్నారు.నీళ్లు లేక తిప్పలవు తున్నది..మా పిట్టలగూడెంలో నెల రోజుల నుంచి నీళ్లు లేక మస్తు ఇబ్బంది పడుతున్నం. కనీసం తాగడానికి కూడా ఊళ్లే నీళ్లు దొరుకతలేదు. మొన్న ట్యాంకర్‌తోటి నీళ్లు తెప్పించుకున్నం. నీళ్లు వస్తలేవని ఆఫీసర్లకు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఆఫీసర్లు వచ్చి మాకు నీళ్లు వచ్చేటట్లు చూడాలే. లేకపోతే ఖాళీ బిందెలను తీసుకొని ఆఫీసుల దగ్గరికే వస్తాం.

